# మూలపాఠాలతో ప్రారంభం

సంఘ నాయకత్వాన్ని గూర్చి మనం పఠించడానికి ప్రారంభిస్తున్నందున, నాయకత్వాన్ని గూర్చినవి "ఏవో" అవి మనం తెలుసుకోవాలి. నాయకత్వం అంటే ఏమి? ఒకని నాయకునిగా చేసేదేమి? నాయకత్వం యొక్క మూలమేమి?

## నాయకత్వం అంటే ఏమి?

నాయకత్వాన్ని నిర్వచించడం అంత సులభం కాదు. విష పాము అంటే ఏమో మనం చూచినప్పుడు ఎలా తెలుసుకుంటామో, నాయకత్వం అంటే కూడ దాన్ని చూచినప్పుడు అలాగే తెలుసుకుంటాం. విష పామునైనా నిర్వచించవచ్చుగాని, నాయకత్వాన్ని నిర్వచించడం అతి కష్టం.

ప్రభువైన యేసు ఒక నాయకుడని మనకు తెలుసు; తన్ను వెంబడించిన శిష్యులు తనకున్నారు. మోషే ఒక నాయకుడు; అతడు ఇశ్రాయేలీయులను ఐగుప్తునుండి అరణ్య మార్గంగా కనాను యొక్క సరిహద్దువరకు నడిపించాడు. నెహెమ్యా ఒక నాయకుడు; యెరూషలేము యొక్క గోడలను తిరిగి కట్టించడంలో అతడు ఇశ్రాయేలీయులను నడిపించాడు. ఈ మనుష్యుల యొక్క విశేషమైన గుణలక్షణాలే కదా (అవును, ప్రభువైన యేసు మానవునికంటే గొప్పవారు) నాయకత్వం యొక్క నిర్వచనం?

గొప్ప నాయకులను గూర్చి మనం ఆలోచన చేసినప్పుడు, జార్జి వాషింగ్టన్, అబ్రాహాంలింకన్, ఫ్రాంక్లిన్ రూస్వెల్ట్, మరియు విస్టన్ చర్చిల్ లాంటి గొప్ప ఏలికలను గూర్చి మనం ఆలోచన చేస్తుంటాం. ఏది ఎలాగున్నా, నాయకులనేవారు మంచి లేక చెడు మార్గాల్లో నడిపించగలరు. హిట్లరువలె అత్తిలా అనే హూనుడు కూడ నాయకుడే. ప్రభువైన యేసు ఎలా నాయకుడో మొహమ్మద్ కూడ నాయకుడే, అలాగే జింజోన్స్, వెర్నోన్ హోవెల్ (డేవిడ్ కోరేష్) అనే వారుకూడ మతాచార నాయకులే.

ఒకానొక క్రీడాకారుడు "ఒక జట్టుకు నాయకుడుగా" భావింపబడతాడు. అతడు కేప్టన్ గాని లేక జట్టులో ఉత్తమ ఆటగాడుగాని కాకపోవచ్చు; అయితే కొంతవరకు, అతడు ఆడగలడు,

అతని జట్టులో అందరూ బాగా ఆడతారు గనుక జట్టు విజయం సాధిస్తుంది! మరొకవైపు, కొన్నిసార్లు ఒక జట్టు "నాయకుడు లేకపోతే" తడబడుతుందని మనం తీర్మానం చేస్తాం.

"ఒక గంటకు ముందు ముప్పదిమందితో కూడిన ఒక గుంపు యిక్కడికి వచ్చిందా?" అని అంటూ ఒక దుఖాణం దగ్గరకు వచ్చిన దాని యజమానుని గద్దిస్తూ అడిగిన ఒకని గూర్చి మనం విన్నాం. "వారేమార్గాన వెళ్ళారు" "నేను వారిని పట్టుకోవాలి; నేను వారి నాయకుడనని" ఆతడు కొనసాగించాడు. అతడు నాయకుడు కాదని మనకు తెలుసు. అయితే నాయకుడెలాటి వాడు? నాయకత్వం ఎలాటిది?

## ఆయా నిర్వచనాలు

నాయకత్వం అనేది పలు విధాలుగా నిర్వచింపబడింది. "ఒక గుంపుకుగాని లేక పనికిగాని దారి చూపించు, ఆజ్ఞాపించు లేక నడిపించు శిరస్సు" అని ఒక నాయకుని నిఘంటువు నిర్వచిస్తుంది. నాయకత్వం అనేదానికి ఒక క్రమబద్ధమైన "గుంపు యొక్క పనులను ప్రభావితంచేసే పద్ధతి" అని అర్థం. అది గురిని చూపి వాటిని సాధించడానికిని, నడిపించు పద్ధతికిని లేక యితరుల ప్రవర్తనను స్వాధీనం చేసుకోడానికిని, ప్రేరేపించడానికి లేక యితరులను చేసేలా మల్చడం అనే హద్దులో నాయకత్వపు నిర్వచనాలుంటాయి.[1]

ఇతర నిర్వచనాలు కూడ చేయవచ్చు. నాయకత్వం యొక్క పలువిధాలైన నిర్వచనాల్లో కొన్నింటిని పునర్విమర్శించిన తరువాత కెనెత్ ఓ జెన్‌జిన్ తాను కనుగొన్న దాన్ని యిలా చెప్పాడు:

> ... నాయకత్వం అనేది సామర్థ్యం; నాయకత్వం ఇతర జనులతో పనిచేయడంతో కూడినది. నాయకత్వం అనేది ఏదో ఒక రకమైన గురియొద్దకు పురోభివృద్ధి చెందుటతో కూడినది. ఓ నిర్వచనంలో ఈ మూడు విషయాలు చేర్చబడి యున్నట్టయితే ఈ పుస్తకం యొక్క గురికి అది అంగీకారమే, అది యిలా కన్పించవచ్చు; కొన్ని గుణలక్షణాలు, శీలం, సామర్థ్యం అనేవి ఒక గుంపులోని ఒకని యొద్ద సాధకం చేయబడి చెప్పబడిన ఒక సమయమందు పరస్పర అంగీకారమైన గురి యొద్దకు చేరేలా ఆ గుంపు యొక్క ప్రవర్తనను మార్చగలదైయుంది.[2]

తరచుగా, నాయకత్వం యొక్క నిర్వచనాలు, ఒక విధమైన నాయకుని యొక్క లక్షణాలను నిర్వచిస్తుంది. దానికి భిన్నంగా, అన్ని రకాలైన నాయకత్వాన్ని మనం నిర్వచించవలసియుంది.

## మన నిర్వచనం

నాయకత్వాన్ని గూర్చిన మన నిర్వచనం యిక్కడే ఉంది: వ్యక్తుల యొక్క జాగరూకత *మరియు ఆత్మ వివేకము అనే మార్గదర్శి (లేక) ముందుగా నిర్ణయించుకున్న గురిని (లేక) గమ్యాన్ని సాధించే మార్గంలో వ్యక్తులను (లేక) గుంపును ఆత్మవివేకంతోను జాగరూకతతోను నడిపించడం.* కనీసం ఇలాటి నాయకత్వాన్ని గూర్చి మనం ఈ పాఠాల్లో పరిశీలించ బోతున్నాం.

ఈ నిర్వచనంలో ప్రతి భాగం ప్రాముఖ్యమైందే. మొదట నాయకత్వం అనే దాన్ని మనం నిర్వచించేటప్పుడు "జాగరూకతగలది, ఆత్మ వివేకంగలది" అని అన్నాం. అంటే దాని అర్థం

"ఆకస్మిక సంభవంగాని స్మృతి తప్పిందిగాని" అయ్యుండదు. నాయకత్వాన్ని కొన్ని సార్లు నిర్వచించినట్టు అతి మంచికిగాని, అతి చెడ్డకిగాని యితరులను ప్రభావితం చేయడం అని అర్థం. ఇది సంభవిస్తుందనేది నిస్సందేహం, మన జీవితాలద్వారా, ప్రవర్తనద్వారా, మాటలద్వారా, స్వభావంద్వారా ఇతరులను ప్రభావితం చేస్తాం. మనం ఈ పాఠాల్లో ఉపయోగించే "నాయకత్వం" అనేది ఈ భావాలతో వ్యయమైపోదు.

రెండవది, నాయకత్వం "వ్యక్తులను, గుంపులను నడిపించేదైయుంటుంది." నాయకుడనేవాడు ఒంటరిగా జీవించలేడు. నిర్వచనాన్ని బట్టి నాయకుని యొక్క గురివైపు యితరులను నడిపించడంతో కూడియుంటుంది. నాయకుడనే వానికి వెంబడించే వారు కావాలి.

మూడవది, "ముందుగా నిర్ణయించబడిన గమ్యాన్ని లేక గురిని సాధించేదానికి" ఒక గుంపును నడిపించడమే నాయకత్వం. నాయకత్వానికి సంబంధించింది యిదే. ఘనమైన గొప్ప గురిని చేరడానికిగాను ఇతరులను పనిలోనికి దింపేదిగాను ఆ గురి నాయకుని యొక్క మనస్సులో ఉంటుంది. అది అతనిచే నడిపింపబడే వారి మనస్సుల్లో ఉండనవసరం లేదు (విశేషంగా ప్రారంభంలో).

తక్కిన నిర్వచనాలన్నీ ఇందులో చేర్చబడేలా గొప్ప నిర్వచనంగా ఇది ఉంది. ఆ గురి అతనికి ఎక్కువ డబ్బును సంపాదించి పెట్టినా, ఆ గురి యొక్క నెరవేర్పునొద్దకు నాయకుడనేవాడు తన పనివారిని నడిపిస్తాడు. వారు పనిచేసినప్పుడు జీతం యివ్వడం ద్వారా అతడు దాన్ని సాధిస్తాడు, వారు పనిచేయనప్పుడు వారిని బాగా తిట్టుతూ ఉంటాడు. నాయకత్వం అనే ఈ నిర్వచనంలో ఇది కూడ చేర్చబడాలి. దానిలోని డబ్బును దోచుకునేటట్టు బ్యాంక్ బందిపోటు దొంగ తన తుపాకీతో యితరులను ఆ తలుపు తెరిచేలా నడిపిస్తాడు. అదికూడ ఒక రకమైన నాయకత్వమే.

బ్యాంక్ దోచుకునే వానికిని, కంపనీ యజమానునికిని సంఘంలోని నాయకులకును ఎంతో కొంత సమన్వయం ఉంటుంది. వారుకూడ ప్రజలను ఏదో ఒకటి జరిగించేలా నడిపిస్తారు, దారి చూపుతారు, సంఘ నాయకులకును, ఇతరులకును ఉన్న వ్యత్యాసం "నాయకత్వం" యొక్క మాటమీద ఆధారపడిలేదు కాని, నడిపించుటలో ఉపయోగించిన పద్ధతులపైనను సాధించగోరిన గమ్యాలపైనను ఆధారపడియుంటుంది.

## నాయకత్వం యొక్క మూలమేమి?

ఒకడు నాయకుడు ఎలా కాగలడు? ఈ ప్రశ్నకు సమాధానం చెప్పకముందు, దానికి సంబంధించిన రెండు ప్రశ్నలను మనం ఆలోచించవలసి వస్తుంది.

### రెండు ప్రశ్నలు

*ప్రతి ఒక్కడు నాయకుడేనా?* ప్రతిఒక్కడు నాయకుడేనని కొందరంటారు. సందేహించ నవసరం లేదు (నాయకత్వం మీద ఒకని నిర్వచనంపై ఆధారపడి యుంటుంది). పరిమితియైన భావంతో అది నిజమే. ప్రతిఒక్కరు కొంత పలుకుబడిని ఉపయోగించి యితరులను కొన్ని మార్గాలకు నడిపిస్తారు. తరచుగా ఇలాటి నాయకత్వం స్మృతి తప్పిందిగా ఉంటుంది; ప్రజలు

నడిపింపబడుతున్నారో లేక నడిపిస్తున్నారో వారు ఎరుగకనే యున్నారు. అవును, క్రైస్తవులు వారి పలుకుబడిని ఎరిగినవారై, ఇతరులను పరలోకం వైపునకు నడిపించడానికి తమ పలుకుబడిని జాగరూకతో ఉపయోగించడానికి చూస్తారు. క్రైస్తవులు అలా చేయగలరు, చేయాలి కూడ.

ప్రతి ఒక్కడు ప్రతిస్థలంలో నాయకుడు కాలేదు. ఒకవేళ అది నిజమైతే "నాయకుడు," "నాయకత్వం" అనే మాటలకు అర్థముండదు.

నాయకులనేవారు, పుట్టారా లేక చేయబడ్డారా? నాయకులుగా "పుట్టారు" అనే భావంలో కనీసం వారి జన్మయు లేక ప్రత్యేకించి వారి బాల్య అనుభవాలు వారిని నాయకులుగా తీర్చిదిద్దుతాయి. "గుర్తింపుపొందిన నాయకులని" మనం పిలిచే వారిని మనమందరం చూచే ఉంటాం; ప్రజలు యిష్టపూర్వకంగా వారిని వెంబడిస్తారు. దాదాపు ఏ ప్రయాసలేకుండానే అభిమానుల గుంపులు లేక వెంబడించేవారు వారిని చుట్టియుండేలా కన్పిస్తుంది. వారు పదవి కొరకు ఎన్నికైనవారైయుండవచ్చు లేక కంపెని యొక్క పై అధికారులుగా ఎన్నిక చేయబడియుండవచ్చు. యితరులు వారి నడిపింపుకును మార్గదర్శకును మల్చబడడాన్ని వారు కనుగొంటారు. దానితోపాటు, యితరులను పురికొలిపి వారు ఉద్దేశించిన దాన్ని చేసేలా లేక పనులను నిర్వహించేలా వస్తువులను ఎక్కువ ప్రభావంగా అదే పని యొక్క నెరవేర్పుకొరకు ఉపయోగించేలా నాయకత్వం సామర్థ్యతను కలిగి కొందరు జన్మించినట్టున్నారు.

"పుట్టుకతోనే నాయకుడు" అనే దానికి ఉత్తమమైన ఉదాహరణ క్రొత్తనిబంధన కాలంలోని సౌలే, అతడు అపొస్తలుడైన పౌలు అనబడ్డాడు. అతడు యూదా మతంలో నాయకుడు (ఫిలిప్పీ. 3:4–7), అతడు మార్చబడినప్పుడు దేవుని వలన క్రైస్తవ్యంలో కూడ నాయకుడయ్యాడు. పౌలు ఏదైన ఒక సంస్థలో గాని లేక ఒక తెగలోగాని నాయకుడైయుండవచ్చు.

మరొకవైపు, కొన్నిసార్లు అర్హతలేని ప్రజలు కూడ పరిస్థితుల ప్రభావాన్ని బట్టి నాయకత్వపు స్థానంలోనికి వస్తారు. నడిపించడానికి జన్మించని లేక నాయకత్వం చేసేలా తర్ఫీదు పొందని కొందరు ఏదోవిధంగా నడిపించేలా బలవంత పెట్టబడినదాన్ని నేను చూడడం తటస్థించింది. (అలాటి సంఘ నాయకులను గూర్చి మనం ఎక్కువ విమర్శనాత్మకంగా ఉండగలం.)

వారు నాయకులైనప్పుడు కొందరు యితరులకంటే ఎక్కువగా ప్రభావితం కలిగి యుండవచ్చు. ఎవరైన ఎక్కువ అమోఘంగా నడిపించే పనిని చేయడానికి నేర్చుకోవచ్చు. ఈ భావనలో నాయకులు "తయారు చేయబడతారు."

## దేవుడు అనుగ్రహించిన యీవిగా నాయకత్వం

నాయకత్వానికి నిజమైన మూలము దేవుడే! నాయకత్వమనేది దేవుడు అనుగ్రహించిన యీవి అని క్రొత్త నిబంధన బోధిస్తున్నదాన్నిబట్టి మనం ఆశ్చర్యపోనక్కరలేదు. బైబిలు కాలంలో, ఆయన ప్రజలకొరకు, దేవుడు నాయకులను ఎన్నుకొని, పిలిచి, ఆజ్ఞాపించారు. ఆ నాయకులకు ఆయన సామర్థ్యమిచ్చారు. వాగ్దానం చేయని సమాచారాన్ని ఆయన ఉపయోగించారు. మోషే తన నాయకత్వపు హస్తాన్ని ప్రయోగించి విఫలుడయ్యాడు; న్యాయాధిపతిగా ఉండడానికి గిద్యోనును ఒప్పించడం కష్టతరమైంది; ఎనిమిదిమంది కుమారులు ఉన్న కుటుంబంలో దావీదు కనిష్ఠుడు, తక్కిన వారందరూ అతనికంటే ఆకర్షనీయంగానేయున్నారు, సాధారణంగా

అపొస్తలులు తృణీకరింపబడిన గలతీయులైనా నాయకత్వంకొరకు వారు పిలువబడిన దాన్ని కనుగొన్నప్పుడు నమ్మడానికి కష్టతరంగా ఉంటుంది. నడిపించడానికి దేవుడు వారికి సామర్థ్యాన్ని కలుగజేశారు. గనుక వారందరూ గొప్ప నాయకులుగా తీర్చిదిద్దబడ్డారు. ఆయన దాన్ని అద్భుతరీతిగా చేయకపోయినా, దేవుడు సంఘంలో నేడు నాయకులను ఇంకా తయారు చేస్తునేయున్నారు.

క్రొత్త నిబంధన కాలంలో నాయకత్వాన్ని గూర్చి ఒక యీవిగా మూడు లేఖన భాగాలు మాట్లాడుతున్నాయి. మొదటిది, మనం యిలా చదువుతాం, "పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను" (ఎఫెసీ. 4:13; RSV). రెండవది, రోమా12:6–8లో మనం చదువుతాం, "మనకనుగ్రహింపబడిన కృపచొప్పున వెవ్వేరు కృపావరములు కలిగిన వారమైయున్నాము గనుక ప్రవచన వరమైతే విశ్వాస పరిమాణం చొప్పున ప్రవచింతము; పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువారైతే బోధించుటలోను, హెచ్చరించు వారైతే హెచ్చరించుటలోను పని కలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధ మనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషంతోను పని జరిగింపవలెను; శ్రద్ధ కలిగియున్న నాయకుడు; ..." (NRSV). KJVలో "శ్రద్ధతో పాలించువాడు" అని ఉంది. 26 క్రొత్త నిబంధన తర్జుమాల్లోనుండి[3] తీయబడిన వాటిలో కొన్ని యిలా ఉన్నాయి: "పాలించు వాడు...." (Con) "... అధికారంలో ఉన్నవాడు...." (TCNT); "... నడిపించేవాడు...." (Wey); "... నీవు నాయకుడవైతే...." (NEB). "... అది నాయకత్వమైతే...." అని (NIV) లో ఉంది. మూడవది, పౌలు 1 కొరింథీ. 12:28లో యిలా వ్రాశాడు: "మరియు దేవుడు సంఘంలో మొదట కొందరిని అపొస్తలులుగాను, పిమ్మట కొందరిని ప్రవక్తలుగాను, పిమ్మట కొందరిని బోధకులుగాను, అటుపిమ్మట కొందరిని అద్భుతాలు చేయువారినిగాను, తరువాత కొందరిని స్వస్థపరచు కృపావరములు గలవారినిగాను, కొందరిని ఉపకారములు చేయువారినిగాను, కొందరిని ప్రభుత్వములు ("కార్యనిర్వాహకులు ..."; RSV) చేయువారినిగాను, కొందరిని నానా భాషలుమాట్లాడు వారినిగాను నియమించెను." 26 తర్జుమాల్లోనుండి వచ్చిన క్రొత్త నిబంధన ప్రకారం, "కార్యనిర్వాహకులు" అనే దానికి బదులు, "ప్రభుత్వములు" అని వేరే తర్జుమాను ఉపయోగించాయి (KJV), "ఏర్పాటు" చేయువారు (Phi), "వారికి మార్గం చూపే శక్తి" (NEB), "జ్ఞానయుక్తమైన మార్గ దర్శి" (Bas), "యితరులతో కలిసి పని చేసేలా చేసేవారు" (Tay), లేక "కార్యా నిర్వాహకుడు" (Beck). "కార్యనిర్వాహకుల యొక్క యీవులు" అని (NIV) లో ఉంది, "నాయకత్వం యొక్క రూపాలు" అని (NRSV) అంటుంది.

నాయకత్వం అనేది ఒక యీవిగా నేడు ఎలా భావించబడుతుంది? నాయకులలో మరి ఎక్కువ మంది "తమ్మును తామే తయారు చేసుకున్నట్టు" ఆలోచిస్తుంటారు. వారిలా చెప్పవచ్చు: "నేను బడికి వెళ్లాను. నేను ఎక్కువకాలం జీవించి అనేక గొప్ప మంచి కార్యాలు చేశాను. గనుక నేను గౌరవించబడాలి, నేను యితరులచేత వెంబడింపబడాలి. ఇతరుల కొరకైన నా నాయకత్వం ఒక యీవి అని ఒకడు ఎలా చెప్ప గలడు?" నాయకత్వం అనే

దాన్ని నిజమైన యీవిగా లేక దేవుడు అనుగ్రహించిన తలాంతుగా, మనం చూడడానికి అనేకమైన ఆలోచనలు మనకు సహాయం చేయవచ్చు.

ఒకవైపు, నాయకులు తయారు చేయబడడానికి బదులుగా జన్మించినట్టయితే (లేక ఎక్కువ మంది తయారు చేయబడడానికి బదులు జన్మించినవారు). సంఘ నాయకులు శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రి యొద్దనుండి వచ్చును (యాకోబు 1:17) అని జ్ఞాపకం చేసుకోవాలని ఉంది. వారు తమ తల్లిదండ్రులను ఏర్పరచుకోలేదు, వారు ప్రకృతి సంబంధమైన వారి తలాంతులకు బాధ్యులు కూడ కారు. ఒకడు పొడవుగాను, బలంగాను, మంచిరూపును, బుద్ధినిగలిగి, "జన్మనుండి నాయకత్వపు" లక్షణాలను కలిగి యున్నట్టయితే, దాన్ని గూర్చి అతడు డంబంగా చెప్పుకోడానికి ఏమీ ఉండదు. మానవ ఉద్దేశాన్ని బట్టి అతడు కేవలం సరియైన తల్లిదండ్రులను కలిగియుండడం తటస్థించింది. దేవుని దృష్టిని బట్టి, తాను అలాటి యీవులతో జన్మించడానికి దేవుడు అనుమతించారని గ్రహించవలసియుంది; దేవునికి మహిమ కలుగును గాక! పౌలు, ఖచ్చితంగా జన్మతోనే నాయకుడు. అతని తలాంతులు దేవుని యొద్దనుండి వచ్చినవని గుర్తించబడ్డాయి. అతడిలా అన్నాడు, అయినను "నేనేమైయున్నానో అది దేవుని కృపవలననే అయియున్నాను" (1 కొరింథీ. 15:10).

మరొకవైపు, నాయకులు తయారు చేయబడడానికి బదులుగా జన్మించినట్టయితే, జీవితంలోని మంచివన్ని దేవుడు అనుగ్రహించినవేనని మనం జ్ఞాపకం ఉంచుకోవాలి. నాయకుడుగా అవడానికి సామర్థ్యాన్ని కలుగజేసే పరిస్థితులుగాని మరియు నాయకత్వంలో విజయం సాధించడంగాని చివరికి అది తిరిగి దేవుడు అనుగ్రహించబడినట్టుగానే కన్పిస్తాయి. "నేను కష్టపడి చదివాను, పని చేశాను" అని ఒకడు ఉద్దేశించవచ్చు – అయితే చదవాలి, పని చేయాలనే వాంఛను అతడు ఎక్కడనుండి పొందాడు? తల్లిదండ్రుల యొద్దనుండా? లేక ముత్తవ్వలయొద్దనుండా? స్నేహితులు లేక పొరుగువారినుండా? ఉపాధ్యాయునుండా? "తాను సొంతగా" విజయం సాధించానని అనుకునే ప్రతివాడు తాను చేయగలిగిందాన్ని సరిగా చేసేలా తన్ను ప్రోత్సహించిన ఒక వ్యక్తి ప్రధాన పాత్రను వహించారని జ్ఞాపకముంచుకోవాలి. ఆ వ్యక్తిని అతడు ఎక్కడనుండి పొందాడు? దేవుని యొద్దనుండే! విజయాన్ని సాధించడానికి దేవుడు కటాక్షంగా పరిస్థితులను సిద్ధపరచకపోతే, ప్రజలు కేవలం విజయవంతులు కాలేరు!

ఉదాహరణకు ఒకడు పెద్దగా అవడానికి కావలసిన యోగ్యతలను గూర్చి ఆలోచన చేద్దాం. పెద్ద అనేవాడు మొట్టమొదటిగా క్రైస్తవుడైయుండాలి. క్రైస్తవుడు కావడానికిని అతనికి కల్పించిన అవకాశాన్ని బట్టి అతడు దేవునికి ఋణపడి యుండలేదా? రక్షకుని, సువార్తను తన కొరకు అనుగ్రహించిన దేవునికి అతడు కృతజ్ఞుతుడై యుండాలి. అయితే రక్షణను గూర్చిన సువర్తమానాన్ని తన యొద్దకు తెచ్చిన సువార్తికునికి లేక ఉపదేశకునికి కూడ కృతజ్ఞుడై యుండాలి.

ఒక పెద్దను సూచించే వ్యక్తిగత లక్షణాల యొక్క అభివృద్ధిని ఆలోచించు: అతడు దేవునిచేత ఆశీర్వాదించబడినవాడు గనుక ఇవన్నీ అతని జీవితానికి చేర్చబడ్డాయి. బైబిలు చదవడం ద్వారా వాటన్నిటిని పెంచుకున్నానని అతడనుకోవచ్చు. అయితే అతనికి బైబిలు లభ్యమైయ్యేలా చేసిందెవరు? దాన్ని చదవడానికి అతనికి సామర్థ్యానిచ్చిందెవరు? ప్రకటింపబడిన మాటను

వినడానికి అతనిని అనుమతించిందెవరు? తనకు భక్తిగల తల్లిదండ్రులున్నందువలన అతడు భక్తిగలవాడై యుండవచ్చు; అయితే అలాటి తల్లిదండ్రులను అతనికి యిచ్చిందెవరు? నమ్మకమైన సువార్తికులచేత బైబిలు బోధింపబడడం ద్వారాను, క్రైస్తవ నాయకులచేత దయగా చూపబడడం ద్వారాను, అతడు యితర క్రైస్తవులతో కలిసి యుండడంద్వారాను అతడు ఆత్మసంబంధిగా అభివృద్ధి పొందియుండవచ్చు. అలాగైతే, అలాటి దీవెనలకు పాత్రమైనది అతని యొద్ద ఏమీలేదు. అవి దేవుని వలన అనుగ్రహింపబడ్డాయి! సంఘంలో నడిపించగలవారిని అభివృద్ధి పరచడానికి దేవుడు ఇలాటి అవకాశాలను ఉపయోగిస్తారు.

సరియైన కుటుంబంలేకుండ ఏ మనుష్యుడు పెద్దగా ఉండి అంగీకార యోగ్యంగా సేవచేయలేడు. సరియైన భార్య ఉంటేనే అతిథి ప్రియుడుగా ఉండగలడు, తన యింటి వారిని బాగుగా ఏలగలడు."అన్ని విధాల హుందాతో తన పిల్లలను స్వాధీనంపరచుకో గలడు." మరియు సంఘానికి వెలుపటివారిచేత మంచిసాక్ష్యం కలిగియుండగలడు (1 తిమోతి 3:2–7). ఒక మంచి భార్య దేవుడు అనుగ్రహించు బహుమానం (సామెతలు 19:4; 18:22). ఇంకనూ, ఒకడు సరియైన భార్యను కలిగియుండవచ్చుగాని, పిల్లలు లేనందున పెద్దగా సేవ చేయలేడు (తీతు 1:6). పిల్లలు దేవుడిచ్చు బహుమానం (కీర్తన. 127:3). దానితోపాటు, అతని పిల్లలు నమ్మకమైన క్రైస్తవులుగా పెరిగినట్టయితే, అతడు దేవునికి కృతజ్ఞత చెల్లించాలి; ఎందుకంటే వారింకను తొలిగిపోగలరు గనకనే అతడును అతని భార్యయు వారిని సరియైన మార్గంలోనికి తీసుకొని వచ్చుటకు వారు కృషిచేయవచ్చు. పిల్లలు నమ్మకస్థులైనప్పుడు (తల్లిదండ్రులలో లోపాలు ఉన్నా కూడ), ఇది కూడ దేవుడు అనుగ్రహించిందే.

నాయకత్వం అనేది ఒక బహుమానం అనే భావన సంఘంలో ఉన్న నాయకుని మీద ఎలా ప్రభావం చూపుతుంది? మొదటిది, వినయంగానే ఉండడానికి అది అతనికి సహాయం చేయవలసియుంటుంది. సొంత యోగ్యతచేత అతడు నాయకత్వాన్ని పొందలేడు: అతనిలో ఉండే మంచివాటన్నిటిని బట్టి అతడు దేవునికి ఋణపడి యుంటాడు.

రెండవది, అతని పాత్రను దృష్టించడానికి అది అతనికి సహాయం చేయవలసి యుంటుంది. స్థానిక సంఘంలో ఇతరులతో తనకున్న సంబంధబాంధవ్యమేమి? అతడు ఒక తలాంతు కలిగియున్నాడు – అవి డబ్బు సంపాదించే సామర్థ్యం, ప్రోత్సహించడం, యువకులకు సవ్వాలు చేయడం వగైరాలు. సంఘం యొక్క మంచి కొరకు ఈ తలాంతులన్నీ ఉపయోగించబడ్డాయి. అతడు తనకే ఎక్కువ ప్రాముఖ్యమైన వాడా? యిది ఎక్కువగా గుర్తించతగిందిగాను, ఎక్కువ బహిరంగంగాను ఉండవచ్చు, అయితే అది ఎక్కువ ప్రాముఖ్యం కాదు. అది అతనిని యితరులకంటే శ్రేష్ఠునిగా చేయదు. సంఘ నాయకుల మధ్య ఉన్నతమైన పదవులు ఉన్నాయనే భావంనుండి మనం తొలగించబడాలి, యితరుల కంటే ఉన్నతమైన స్థానంలో ఉన్నామనే భావన మనలోనుండి తొలిగిపోవాలి.

మూడవది, "నాయకత్వం అనే తలాంతును దేవుడు నాకు అనుగ్రహించినట్టయితే, ఆయన మహిమార్థమై దాన్ని ఉపయోగించడానికిని సాధ్యమైనంతవరకు సంఘంలో ఉపయోగించ డానికిని ఆయన కోరుకోరా?" అని నాయకుడు తన్నుతాను ప్రశ్నించుకునేలా అది చేయాలి, దేవుడు క్రైస్తవులకు తలాంతులను అనుగ్రహిస్తారు అయితే వారు వాటిని సంఘ లాభం కొరకును ఆయన మహిమ కొరకును ఉపయోగించాలి.

దీన్ని ఆలోచించు: దేవుడు ఒక మనిషికి పెద్దగా ఉండే తలాంతును అనుగ్రహించిన తరువాత అలా ఉండడానికి అనుగ్రహించిన అవకాశాన్ని తృణీకరించడం తప్పు అవుతుందా?

## ముగింపు

నాయకత్వం అనేది "ముందుగా నిర్ణయించిన గురి యొద్దకుగాని లేక ఉద్దేశాల యొద్దకుగాని జాగరూకతోను, ఆత్మ విశ్వాసంతోను వ్యక్తులను లేక ఒక గుంపును నడిపించడమే." ఆయన ఎల్లవేళలా జరిగిస్తున్నట్టుగానే దేవుడు తన ప్రజల కొరకు నేడు కూడ నాయకులను అనుగ్రహిస్తారు. అనేక మంది సంఘంలో (దైవీకంగా) నాయకులని పిలువబడుతున్నారు. ఆది సంఘాన్ని పౌలు ఎలా నడిపించాడో అలా వారిలో ఎవరు నడిపించగలరు, లేక ఆయన ప్రజల కొరకు నాయకులుగా ఉండడానికి దేవుని దైవీకమైన పిలుపును వారు తృణీకరించగలరా?

పెయింట్ బహుగా అవసరమైన ఒక యింటిని గూర్చి కథ చెప్పబడింది. షెడ్‌లో కలపబడి వేచియున్న పెయింట్ డబ్బా, "నేను యింటికి రంగువేయబోతున్నా" నని అన్నది. సహనం లేనట్టు విరుచుకుపడుతూ, "నేను దాన్ని పెయింట్ చేయబోతున్నా" నని బ్రెష్ అన్నది. "మీరు, మీరేనా?" "నేను లేకుండా మీలో ఎవడైన ఎంతవరకు వెళ్లగలడో నేను చూస్తాను." అని గోడ మీద ఆనుకొన్న నిచ్చెన అంది. గోడ మేకుకు తగిలించబడియున్న యింటి యజమాని కోటు జేబులో ఉన్న చెక్‌బుక్ "లేక నేను బిల్లు కట్టకుండ పోతేనో" అని సగర్వంగా బొంగురు గొంతుతో అంది. అప్పుడే ఆ గర్వపు మాటలు చెవినిబడ్డ పెయింటర్, "ఒకవేళ నేను సెలవు తీసికొంటే మంచిదేమో. నేను తిరిగి వచ్చేలోపల ఈ యిల్లు పెయింట్ ఎలా చేయబడుతుందో" నని నెమ్మదిగా అన్నాడు.

---

సూచనలు

[1]ఈ నిర్వచనాలకును యితర నిర్వచనాలకును, J.J. Turner, *Leadership and Church Growth* (Shreveport, La.: Lambert Book House, 1976), 9-10 చూడు. [2]Kenneth O. Gangel, *Leadership for Church Education* (Chicago: Moody Press, 1970), 12-13. [3]Curtis Vaughan, ed., *The New Testament From 26 Translations* (Grand Rapids, Mich.: Zondervan, 1967). ఎబ్రివేషన్స్‌కు అర్థాలు 13 పేజీలో కనుగొనవచ్చు.

## కీ టు అబ్రివేషన్స్

ఈ పాఠంలో కోట్ చేసిన తర్జుమాలు ఈ వెంటాడే కోడ్ చేత గుర్తించ వచ్చు:

Alf–The New Testament (Henry Alford)
ASV–The American Standard Version
Bas–The New Testament in Basic English
Beck–The New Testament in the Language of Today (William F. Beck)
Ber–The Berkeley Version of the New Testament (Gerrit Verkuyl)
Con–The Epistles of Paul (W. J. Conybeare)
KJV–The King James Version
Knox–The New Testament in the Translation of Monsignor Ronald Knox
Mof–The New Testament: A New Translation of (James Moffatt)
Mon–The Centenary Translation: The New Testament in Modern English (Helen Bartlett Montgomery)
NASB–The New American Standard Bible
NEB–The New English Bible
NIV–The New International Version
Nor–The New Testament: A New Translation (Olaf M. Norlie)
NRSV–The New Revised Standard Version
Phi–The New Testament in Modern English (J. B. Phillips)
RSV–Revised Standard Version
Tay–Living Letters: The Paraphrased Epistles; Living Gospels: The Paraphrased Gospels; Living Prophecies: The Minor Prophets Paraphrased and Daniel and the Revelation (Kenneth N. Taylor)
TCNT–The Twentieth Century New Testament
Wey–The New Testament in Modern Speech (Richard Francis Weymouth)
Wms–The New Testament: A Translation in the Language of the People (Charles B. Williams)